# పదిలో ఉత్తమ ఫలితాలు కనబరిచిన ప్రభుత్వ విద్యార్థులకు ఘన సన్మానం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే గొప్ప ఫలితాలు సాధించగలరు
- ఉన్నత విద్యలో ఇదే ప్రతిభను కనబరిచి,మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలి



3

DD9 వాస్తవాలు పలుకు
వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 18-05-2026



# భద్రాద్రిలో వైభవంగా గోదావరి నది హారతి

- అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు
- భక్తజన సందోహం.. మారుమోగిన రామనామ స్మరణ

2

అధిక జ్యేష్ఠ మాసం శుక్లపక్ష పాడ్యమిని పురస్కరించుకొని భద్రాచలం దివ్యక్షేత్రంలోని గోదావరి తీరం భక్తిప్రవత్తులతో పులకించిపోయింది. ఆదివారం రాత్రి గోదావరి కరకట్ట వద్ద పురోహితుల మంత్రోచ్చారణల నడుమ నదీ హారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, వేద పండితుల ఆశీర్వచనాలతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## ఇసుక ర్యాంపు గ్రామ సభల్లో అధికారుల జోక్యం చట్ట విరుద్ధం..



4

- ఆదివాసుల స్వయం పాలన హక్కులను కాలరాస్తున్నారు..
- ఇసుక గుత్తేదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు..
- పెస చట్టం అమలులో జిల్లా యంత్రాంగం విఫలం..

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.



- ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి.
- మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సన్మానించాలి.
- ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి.

2





# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- **ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి.**
- **మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సన్మానించాలి.**
- **ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి.**
- **పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ అప్రమత్తంగా ఉండాలి.**
- **ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 18:**
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రభుత్వ విప్ విజయరమణ రావు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.... ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు.ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా ఆధునీకరణ చేసి ప్రజా ప్రభుత్వంలో అద్భుతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవలో అశోక్ ప్రత్యేకత,...మాటల్లో కాదు, చేతల్లో చూపిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**గోవిందరావుపేట, మే 17 (డి డి 9 వార్త)**
మంత్రి సీతక్క ఆదేశాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరోసారి కార్యకర్తల పక్షాన నిలిచారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గణపాక సుధాకర్ కుటుంబ జీవనోపాధి కోసం అశోక్ గారి ఆర్థిక సహాయంతో ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ అందజేయడం ద్వారా వారి కుటుంబానికి కొత్త ఆశలు నింపారు.

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి ఈ ఫాస్ట్ ఫుడ్ స్టాండును గణపాక సుధాకర్‌కు అందజేసి, కార్యకర్త సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ అసలైన బలం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవను పరమావధిగా తీసుకుని తన కుమారుడు పైడాకుల అశోక్ నిరంతరం పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు.

కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన నాయకత్వమని, పార్టీ కోసం శ్రమించే కార్యకర్తను కాపాడుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. పేద కుటుంబాల సమస్యలను దగ్గరుండి అర్థం చేసుకుంటూ, వారికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా అశోక్ చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న గణపాక సుధాకర్ కుటుంబానికి ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ విరాళంగా అందించడం ద్వారా అశోక్ మాటల్లో కాదు, చేతల్లో తన సేవా తత్వాన్ని నిరూపించారని తెలిపారు. ప్రజా సేవలో ముందుంటూ, స్వంత పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అశోక్ చేస్తున్న సేవా ప్రయాణం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో తేళ్ల హరి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య, చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, దేవరపల్లి మల్లారెడ్డి, సామ శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా 'గోదావరి నది హారతి'

- **అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు**
- **భక్తజన సందోహం.. మారుమోగిన రామనామ స్మరణ**



**భద్రాచలం టౌన్, మే 17 డిడి9 వార్త**
అధిక జ్యేష్ఠ మాసం శుక్లపక్ష పాడ్యమిని పురస్కరించుకొని భద్రాచలం దివ్యక్షేత్రంలోని గోదావరి తీరం భక్తిప్రపత్తులతో పులకించిపోయింది. ఆదివారం రాత్రి గోదావరి కరకట్ట వద్ద పురోహితుల మంత్రోచ్చారణల నడుమ నదీ హారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల జయజయ ధ్వానాలు, వేద పండితుల ఆశీర్వచనాలతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా ప్రముఖ పురోహితులు రామవజ్జల రవికుమార్ శర్మ మాట్లాడుతూ.. శ్రీ సీతారామ చంద్రస్వామి కొలువై ఉన్న పుణ్యక్షేత్రంలో, అది కూడా అధిక జ్యేష్ఠ మాసం ఆదివారంతో ప్రారంభం కావడం అత్యంత విశేషమన్నారు. లోకకల్యాణార్థం ఈ అధిక మాసంలో చేసే సత్కార్యాలు, నదీ స్నానాలు, హారతి దర్శనం వల్ల ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. దేశ విదేశాల నుంచి తరలివచ్చిన భక్తులు ఈ దివ్య మంగళ హారతిని దర్శించుకుని పునీతులయ్యారని పేర్కొన్నారు.

**108 ప్రమిదలతో దీపోత్సవం..**

హారతి కార్యక్రమానికి ముందుగా పురోహితులు నదీ హారతి విశేషాలను భక్తులకు వివరించారు. అనంతరం శాస్త్రోక్తంగా గణపతి పూజ నిర్వహించి, 'జైశ్రీరామ్' ఆకృతిలో 108 ప్రమిదలతో ఏర్పాటు చేసిన దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పూజా ద్రవ్యాలతో గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన చేశారు. పురోహితులు శ్రీరామ అష్టోత్తరాన్ని పఠిస్తుండగా భక్తులంతా ఏకధాటిగా 108 సార్లు 'ఓం శ్రీ రామాయ నమః' అంటూ చేసిన రామనామ భజనతో కరకట్ట పరిసరాలు ప్రతిధ్వనించాయి.

**నయనానందకరంగా హారతుల సమర్పణ**

మొదటగా శ్రీ సీతారామచంద్రస్వామివారికి 12 సార్లు ప్రత్యేక హారతులు ఇచ్చిన అనంతరం, గోదావరి మాతకు 21 సార్లు వివిధ రకాల హారతులను సమర్పించారు. లోక కల్యాణం కోసం ప్రతి ఆదివారం నిర్వహించే ఈ మహత్కార్యంలో భక్తులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి, గోదావరి మాత కృపకు పాత్రులు కావాలని పురోహితులు కోరారు.కార్యక్రమం ముగింపులో శాంతిమంత్ర పఠనం చేశారు. రవికుమార్ శర్మ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, శనగలను ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భద్రాచలానికి చెందిన శ్రీ రాఘవేంద్ర బట్టల దుకాణం వారు పూజా సామాగ్రిని సమకూర్చారు. ఈ వేడుకలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, కృష్ణమాచార్య, కదంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, కంజర్ల సుబ్రహ్మణ్యం, తేజ శర్మ, వీరభద్ర శర్మలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, 'భద్రాద్రి కా మహారాజు' కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్న ట్రాక్టర్..

**మే17డిడి 9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండల పరిధిలో ట్రాక్టర్ అద్భుతప్పి డివైడర్ను ఢీకొన్న ఘటనలో డ్రైవర్ కు తీవ్రంగా గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా నంబి గ్రామానికి చెందిన కురుషం పవన్ (37) ఇంటి నిర్మాణానికి ఉపయోగించే పెంకులను తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వెంకటాపురంకు రవాణా చేస్తూ వస్తుండగా సురవీడు కాలనీ దాటిన అనంతరం ట్రాక్టర్ అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పవన్ కు ఎడమ కాలు విరిగినట్లు సమాచారం. వెంటనే స్థానికులు 108 కు సమాచారం అందించగా,

ఈ ఎంటి రాజకుమార్, పైలెట్ కృష్ణ ప్రమాద స్థలానికి చేరుకొని బాధితుడికి ప్రధమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పిహెచ్సికి తరలించారు.



# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

**భద్రాచలం టౌన్ , మే 17 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి ఆదివారం సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే స్వర్ణ పుష్పారన భక్తుల సమక్షంలో జరిగింది. అదేవిధంగా నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# వెనుకబడిన తరగతుల లైజన్ ఆఫీసర్‌గా యస్ ఓ టు జి యం బి శ్రీనివాస చారి నియామకం..

- **ఏరియా నాయకులతో కలసి శుభాకాంక్షలు అందించిన టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు.మే 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతులు (బీసీ)ఉద్యోగుల సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పర్యవేక్షణ కోసం లైజన్ ఆఫీసర్‌గా ఏరియా యస్.ఓ టు జి.యం. బి. శ్రీనివాస చారిని నియమిస్తూ యాజమాన్యం తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు యూనియన్ నాయకులతో కలిసి ఆదివారం నాడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందించారు శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేసి వారంత ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శ్రీనివాసచారి ఇప్పటి వరకు ఏరియా యస్.ఓ టు జి.యం గా విధులు నిర్వర్తిస్తూ ఏరియా కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, ఆయన అధికారిక విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పారదర్శకత, అందుబాటుతనం, నిబద్ధత ఆయన పనితీరులో కనిపిస్తాయని అటువంటి అత్యంత అనుభవం, కార్మికుల పట్ల అవగాహన ఉన్న అధికారి శ్రీనివాసచారి కి బి సి లైజన్ ఆఫీసర్‌గా నియామకం కావడం ఏరియా బి సి ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ప్రశంసించారు. బి సి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన అధికారిక సంప్రదింపు వ్యవస్థలో ఉద్యోగుల రిజర్వేషన్లు, ప్రమోషన్లు, రోస్టర్ పాయింట్లు, రాయితీల అమలులో ఆయనకు ఏరియా టి బి జి కె యస్ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు,దిశెట్టి రమేష్, మస్తాన్, పద్దం శ్రీనివాస్, కటారి ప్రసాద్,సర్వే నరేష్, ఇమ్రాన్ ఖాన్ కళ్యాణ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






# భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన ‘విద్యా వారోత్సవాలు

- **దాతలకు ఘన సన్మానం**
- **ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత**

**భద్రాచలం , మే 17 డిడి9 వార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 11వ తేదీ నుండి ఘనంగా నిర్వహిస్తున్న ‘విద్యా వారోత్సవాలు’ ఆదివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల సందర్భంగా కళాశాల అభివృద్ధికి ఆర్థిక చేయూతను అందిస్తున్న సీఎస్ఆర్ (CSR) ప్రతినిధులను, ఇతర దాతలను కళాశాల ప్రిన్సిపాల్ డా. జాన్‌మిల్టన్ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీడీసీ సభ్యులు జి. శంకర్‌రావు కళాశాల ప్రాంగణం పచ్చదనంతో విలసిల్లేందుకు వీలుగా పూల కుండీలను, మొక్కలను బహూకరించారు. అనంతరం ఐటీసీ హెచ్‌ఆర్ మేనేజరు బి. విశ్వనాథ్ మాట్లాడుతూ... కళాశాల విద్యాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

కళాశాలలో విద్యనభ్యసిస్తూ, వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వారికి అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్లను) అందజేశారు. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# పదిలో ఉత్తమ ఫలితాలు కనబరిచిన ప్రభుత్వ విద్యార్థులకు ఘన సన్మానం

- **గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే గొప్ప ఫలితాలు సాధించగలరు**
- **సర్పంచ్ భూక్యా బద్రు నాయక్**
- **ఉన్నత విద్యలో ఇదే ప్రతిభను కనబరిచి,మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలి**
- **ఎంఈఓ దామాల పుల్లయ్య**

**బోనకల్,మే17,(డీడీ9 వార్త):**

మండల వ్యాప్తంగా గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థులను ఆదివారం విద్యా వారోత్సవాలు చివరి రోజున రావినూతలలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య,గ్రామ సర్పంచ్ భూక్య బద్రు నాయక్ ప్రధమ,ద్వితీయ,తృతీయ స్థానాలో విజయం సాధించిన టి భానుప్రకాష్(560), టి చంద్రిక (546),ఎం.మధువిక (542) విద్యార్థులకు శాలువాలు కప్పి,జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు.అలాగే రావినూతల పాఠశాలలో 10వ తరగతి లో ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిసిన టి.చంద్రిక(546) ఎస్. రేణుక (520),సీహెచ్.దుర్గాప్రసాద్ (520),వై. భవిత (496) లను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను,వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఉన్నత విద్యలోనూ ఇదే విధమైన ప్రతిభను కనబరిచి,మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ బద్రు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే గొప్ప ఫలితాలు సాధించగలరని ఈ విద్యార్థులు నిరూపించారన్నారు, మార్కులు మాత్రమే కాదు, క్రమశిక్షణ, విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలని నేను కోరుకుంటున్నాను. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల శ్రమ కలిసొస్తేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ షేక్ వజీరు మాట్లాడుతూ ఈ టాపర్లు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని,ఇంకా ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని ఇంటర్,డిగ్రీ,పోటీ పరీక్షల్లో కూడా రాణించాలన్నారు,చదువు ఒక్కటే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం. ప్రతి విద్యార్థి తమ కుటుంబానికి, గ్రామానికి గర్వకారణం కావాలని కోరారు,రావినూతల పాఠశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నానని భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు కొనసాగాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శ కమిటి చైర్మన్ చైర్మన్ స్వప్న,ఉపసర్పంచ్ సత్యనారాయణ,మాజీ సర్పంచ్ షేక్ వజీర్,విద్యార్థుల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు LOC మరియు CMRF చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం..

- **అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ.**

**మణుగూరు.మే 17 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో ఆదివారం నాడు లబ్ధిదారులకు LOC (Letter Of Credit) మరియు CMRF చెక్కులను అందజేశారు.పొనుగోటి జయ మునుగోడు చందర్ రావు గారి అక్క కు రూ.5 లక్షల రూపాయల విలువైన ఎల్ ఓ సి ను అందజేశారు.అదేవిధంగా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ అనే లబ్ధిదారునికి 60,000 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అవగాహనే ఆయుధం... సైబర్ నేరాలకు చెక్ పెట్టండి

- **ప్రజల్లో చైతన్యమే డిజిటల్ భద్రతకు రక్షణ కవచం : పస్రా ఎస్సై తాజుద్దీన్**

**గోవిందరావుపేట, మే 17 (డిడి 9వార్త)**

ప్రస్తుత డిజిటల్ యుగంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పస్రా ఎస్సై తాజుద్దీన్ పేర్కొన్నారు. అవగాహన అనే శక్తివంతమైన ఆయుధంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన తెలిపారు. సరైన సమాచారం, జాగ్రత్తలు, అప్రమత్తత ఉంటే సైబర్ మోసగాళ్ల బారిన పడే అవకాశాలను పూర్తిగా తగ్గించవచ్చన్నారు.



ఇటీవల ఫేక్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్, బ్యాంకింగ్ మోసాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మకూడదని, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ఆర్థిక నష్టాలకు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

ప్రతి కుటుంబంలో పెద్దలు మాత్రమే కాకుండా యువత, విద్యార్థులు, మహిళలు కూడా సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామ స్థాయిలోనూ ఈ అంశంపై చైతన్యం తీసుకురావాలని ఎస్సై సూచించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై సమాచారం అందిస్తూ అప్రమత్తం చేయడం ప్రతి బాధ్యతగల పౌరుడి కర్తవ్యమని అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే వేగంగా సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, అందుకే ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు.

"సురక్షిత డిజిటల్ జీవనానికి అవగాహనే మొదటి అడుగు... అప్రమత్తతే అసలైన రక్షణ"అని పస్రా ఎస్సై తాజుద్దీన్ స్పష్టం చేశారు.

# కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన..

- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ధన్యవాదాలు తెలిపిన మణికంఠ నగర్ ప్రజలు.**



**మణుగూరు.మే 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని మణికంఠ నగర్‌లో సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్,14వ వార్డు సభ్యులు వాంకుడోత్ నాగేంద్ర బాబు, 5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో సుమారు కోటి రూపాయల నిధులు మంజూరై బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనిచేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా మణికంఠ నగర్ ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు AM చారీ, ఎండి యాకూబ్ అలీ, బొజ్జా త్రిమూర్తులు, రాజేష్, పల్లపు తిరుమలేష్, స్థానిక ప్రజలు కొమరం సురేష్, వజ్జా శ్రీకాంత్, కోటేశ్వరరావు, కృష్ణంరాజు, బ్రహ్మం పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు గ్రామ సభల్లో అధికారుల జోక్యం చట్ట విరుద్ధం..

- **ఆదివాసుల స్వయం పాలన హక్కులను కాలరాస్తున్నారు..**
- **ఇసుక గుత్తేదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు..**
- **పెస చట్టం అమలులో జిల్లా యంత్రాంగం విఫలం..**
- **చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి..**
- **ములుగు జిల్లా జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి..**



**మే17 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో జై ఆదివాసి యువశక్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు కోడిపె నయోమి పాల్గొని మాట్లాడుతూ.. పెస చట్టం ద్వారా ఆదివాసులకు స్వయంపాలన హక్కులు కల్పించబడినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్ల చట్టం ఏదేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతోందని ఆమె ఆరోపించారు. 1996లో అమలులోకి వచ్చిన పెస చట్ట ప్రకారం గ్రామ సభలను స్థానిక ఓటర్లు మాత్రమే నిర్వహించి తమ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలను స్వయంగా తీసుకునే అధికారం కలిగి ఉన్నారని తెలిపారు. పెస చట్టంలోని సెక్షన్4(1) ప్రకారం అధికారులు జోక్యం లేకుండా గ్రామసభలు జరగాల్సిన ఉండగా వెంకటాపురం మండలంలోని మంగ వాయి, ఏదిరా గ్రామాల్లో ఇసుక తవ్వకాల కోసం నిర్వహించిన గ్రామ సభలకు పెస కోఆర్డినేటర్ తో పాటు మండల అధికారులు హాజరై చట్టాన్ని ఉల్లంఘించారని విమర్శించారు. ఇసుక గుత్తిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ అమాయక ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసి తీర్మానాలు ఆమోదింప చేస్తున్నారని, ఎటువంటి అధికార హోదా లేని వ్యక్తుల సైతం తీర్మానాలపై సంతకాలు చేసి పై అధికారులకు పంపుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏటువంటి చర్యలు తీసుకోవట్లేదని ఆమె తెలిపారు. దీనిపై గౌరవ హైకోర్టును ఆశ్రయించగాWpNo :36399

/2025 కేసులో జిల్లా అధికారులకు నోటీసులు జారీ అయినప్పటికీ కోర్టు ఆదేశాలను సైతం పట్టించుకోకుండా అధికారులు చట్ట విరుద్ధంగా పెస గ్రామ సభలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వెంకటాపురం మండలంలోని ఇసుక గ్రామ సభలకు హాజరైన అధికారులపై, పెస కోఆర్డినేటర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే మళ్లీ హైకోర్టు మరియు నేషనల్ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాసం జమున, కోరం పుష్ప, రత్న, కమల తదితరులు పాల్గొన్నారు.



## గోడిశాల వీరన్న ను పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న సిపిఐ నాయకులు..

**మణుగూరు.మే 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం భావి కూనవరం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు శాఖ బాధ్యులు గోడిశాల వీరన్న ఇటీవల కాలంలో ఇంటివద్ద జరిగిన ప్రమాదంలో చేతిగూడ పక్కకు తొలగడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకోని ఆదివారం నాడు గుడిశాల వీరన్న ఇంటికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి ,మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ ,స్థానిక నాయకులు పాయంశ్రీను ,కూనవరం 3 వ వార్డు మెంబర్ లోకేష్ కుమార్ లు సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునేంతవరకు విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు.





## పెట్టుబడి దారి వ్యవస్థ పరిమితులుకార్మిక వర్గాల కర్తవ్యాలపై బోధన

- **స్టడీ సర్కిల్లో పాఠం బోధిస్తున్న పాపినేని రామ నరసయ్య**

**బోనకల్,మే17,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన స్టడీ సర్కిల్లో పెట్టుబడి దారి వ్యవస్థ దాని పరిమితులుకార్మిక వర్గ విప్లవకారుల కర్తవ్యాలు అనే పాఠాన్ని పాపినేని రామ నర్సయ్య బోధించారు. ఈ స్టడీ సర్కిల్లో ఖమ్మం జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్ల కొండలరావు,పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, శాఖ సభ్యులు బొప్పాల రమేష్, గండు సైదులు, చేపూరి వెంకటేశ్వర్లు, బూర్గుల అప్పచారి, ఏసుపోగు బాబు, జయరాజు తదితరులు హాజరయ్యారు.



# నాటి ప్రతిభ... నేడు ఘన సన్మానం

- **ఎంఈఓ దామాల పుల్లయ్యకి చిరు సత్కారం**
- **1994 బ్యాచ్ యూనివర్సిటీ 8వ ర్యాంక్ సాధించిన పుల్లయ్య**

**బోనకల్,మే17,(డీడీ9 వార్త):**

విద్యా వారోత్సవాలో భాగంగా మధిర డిగ్రీ కళాశాలలో 1994 బ్యాచ్ లో విద్యనాభ్యసిస్తూ ఆనాటి డిగ్రీ ఫలితాల్లో యూనివర్సిటీ స్థాయిలో 8వ ర్యాంక్ సాధించిన ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యని ఆదివారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవీందర్ రెడ్డి,అధ్యాపకులు కాలేజీ అల్మిని బాలస్వామిలు పుల్లయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి,మెమొంటో అందజేశారు.1994లో సాధించిన 8వ ర్యాంక్ కి నేడు ప్రత్యేకంగా పిలిచి సన్మానించినందుకు పుల్లయ్య ఆనందం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందానికి ధన్యవాదములు తెలియజేశారు...

# మహిళల అభ్యున్నతికి బలమైన అడుగు..

- **కర్లపల్లిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చింత క్రాంతి**

**గోవిందరావుపేట, మే 16( డి డి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శుభారంభం పలికారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు.

గ్రామ మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా నిలిచే ఈ మహిళా సమాఖ్య భవనం గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుందని నాయకులు పేర్కొన్నారు. మహిళల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలకు ఈ భవనం కేంద్రబిందువుగా మారనుందని తెలిపారు.ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ.. గ్రామ మహిళల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక పురోగతికి అండగా నిలుస్తూ గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఈక అప్పయ్య, సర్పంచ్ విజయ బాలరాజు, ఉపసర్పంచ్ హుసేన్, గ్రామ నాయకులు సమ్మయ్య, రాంబాబు, ప్రవీణ్, మల్లేష్, మహిళలు, గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పినపాక నియోజకవర్గ సాగునీటి ప్రాజెక్టులపై

# మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష..

- **రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**మణుగూరు.మే 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, నిధుల మంజూరు తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

పులుసుబొంత ప్రాజెక్టు - కరకగూడెం మండలం. ప్రతిపాదిత పులుసుబొంత ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేయాలని, ఫారెస్ట్ క్లియరెన్స్‌కు సంబంధించిన అడ్డంకులను తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

□ రేగులగండి ప్రాజెక్టు - మణుగూరు మండలం.

రేగులగండి ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 ఎకరాలకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మిగిలిన పనుల కోసం అవసరమైన అదనపు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

**మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం – అశ్వాపురం మండలం**

మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సుమారు 16,000 ఎకరాలకు సాగునీరు అందించేలా రూ.25 కోట్ల అంచనా వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. ఈ మే నెలాఖరు లేదా జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే లెఫ్ట్ కెనాల్ పనులకు అవసరమైన ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

**దోమలవాగు చెరువు మినీ రిజర్వాయర్ – బూర్గంపాడు మండలం**

దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం ద్వారా సుమారు 14,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు ముఖంలో ఆనందం నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖకు చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షునికి ఘన సన్మానం..

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు కి ఘన సన్మానం**
- **తరలివచ్చిన మండల ప్రజలు, తొమ్మిది మంది పంచాయతీల సర్పంచ్ లు**
- **భావోద్వేగానికి గురైన విజయ్ నాయుడు**



**చర్ల, మే 17( డిడి 9 వార్త)**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన విజయ్ నాయుడుకు ఆదివారం మండల కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మండల పరిధిలోని తొమ్మిది గ్రామపంచాయతీల సర్పంచ్‌లు ప్రత్యేకంగా హాజరై విజయ్ నాయుడిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం కాంగ్రెస్ కార్యకర్తల హర్షధ్వానాలతో ఉత్సాహభరితంగా సాగింది. విజయ్ నాయుడు ప్రజల మధ్య తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పలువురు నాయకులు కొనియాడారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సన్మానం సందర్భంగా మాట్లాడిన విజయ్ నాయుడు భావోద్వేగానికి గురయ్యారు. తనపై చూపుతున్న అభిమానానికి, విశ్వాసానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవి అనేది బాధ్యత మాత్రమే... ప్రజల ప్రేమే నాకు అసలైన బలం. నేను ఎప్పటికీ ఓ సాధారణ కార్యకర్తగానే ప్రజల్లో ఉంటానని అన్నారు. ఈ బాధ్యత నాకు అప్పగించిన జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు తన రాజకీయ గురువు పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విజయ్ నాయుడు చేసిన వ్యాఖ్యలకు సభలో ఉన్న కార్యకర్తలు చప్పట్లతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, లంకరాజు, ముమ్మినేని అరవింద్, ఆలం ఈశ్వర్, కాపుల నాగరాజు, తోటమల్ల రవి, బ్రహ్మానంద రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగుడుని ఆదుకుందాం.. మానవత్వం చాటుకుందాం..

**చర్ల, మే 17 (డిడి 9 వార్త)**

చర్ల మండలం బక్క చింతలపాడు గ్రామంలో గత ఆరు సంవత్సరాల క్రిందట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లో రెండు కాళ్లు పూర్తిగా కోల్పోయి, ఎడమ చేయి పనిచేయకుండా పోయిన మడకం హిడ్మాను మానవత్వంతో ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా రెండు కాళ్లు, ఒక చేయి పోయినటువంటి మడకం హిడ్మా పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని ఆయన కుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందని మడకం హిడ్మా భార్య మడకం సుశీల కూలి పనులు చేసి సాకుతుందనీ వారన్నారు. ఎంపీడీవోకి అనేకసార్లు విన్నపం చేసుకున్నప్పటికీ ఫలితం లేదని, మండల అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. చట్ట ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లో ప్రమాదం జరిగిన వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాల్సివుంది,




అయినా అవి ఇవ్వలేదు. పూర్తిగా వికలాంగుడైన ఆ కుటుంబానికి మండల అధికారులు, జిల్లా అధికారులు ఆర్థిక సహాయం అందించాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు, మూడు చక్రాల వాహనం ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నాం. దాతలు ఎవరన్నా మడకం హిడ్మాకు కృత్రిమ కాళ్లు పెట్టించే విధంగా సహకారం అందించాలని ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం కూడా అందించాలని తెలియజేశారు.